అన్నిదానాల్లో రక్తదానం గొప్పది

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, అక్టోబర్ 14 : అన్ని దానాల్లో కంటే రక్తదానం గొప్పదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం కౌఠ(బీ) గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కావేరి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యూత్ సభ్యులు, వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను, ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు గంగయ్య, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకులు రుక్మాణ్‌సింగ్, సురేందర్ యాదవ్, రమణ గౌడ్, డాక్టర్ స్వామి, గంగాధర్, వెండి సోమేశ్వర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బోథ్: రక్తదాతలకు పండ్లు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, అక్టోబర్ 14: పిప్పల్‌దరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పెద్దమ్మ, కౌఠ(బీ) గ్రామానికి చెందిన గోదావరి, శంకరమ్మ, ప్రమీల, కళాబాయి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ రాజ్ శాఖ అధికారులు

నేరడిగొండ, అక్టోబర్ 14 : పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఈఈ శివరాం, డీఈ రాజేశ్వర్, ధర్మేందర్, ఏఈ చంద్రశేఖర్ నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని తెలిపారు.

పాతికేళ్ల తర్వాత ఒక చోట చేరిన పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఎదులాపురం, అక్టోబర్ 14 : పాతికేళ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక వేదిక ద్వారా కలిశారు. ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ విద్యామందిర్‌లో చదువుకున్న 1998-99 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని సోమవారం సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరిదారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అంజలి, లలిత, శివన్న, రఘురాం, మాధురి, గుంటూరు నుంచి వచ్చిన ప్రిన్సిపాల్ రామారావును శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జ్ఞానేశ్వరచారి, రంజిత్, చందు, శ్రీనివాస్, సంతోష్, జగదీశ్, సతీశ్, గీత, రమ, జ్యోతి, వాణి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్: సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ఇంద్రవెల్లి: సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ముథోల్, అక్టోబర్ 14 : రైతులు సోయా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బోరిగాం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో సోయా విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ గంగాచరణ్, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, వైస్ చైర్మన్ సాయిరాం, సీఈవో సాయారెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తానూర్, అక్టోబర్, 14 : తానూర్‌లో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరావ్‌పటేల్, వైస్ చైర్మన్ నాగ్‌నాథ్, బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నరెడ్డి, నాయకులు, సీఈవో భూమయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, అక్టోబర్ 14 : ఇంద్రవెల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, మార్కెఫెడ్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ ప్రారంభించారు. ముందుగా పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగే, అధికారులు, ఏఎంసీ శాఖల అధికారులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, పీఏసీఎస్ సీఈవో ధరమ్‌సింగ్, ఏఎంసీ ఇన్‌చార్జి కార్యదర్శి దేవన్న, పీఏసీఎస్ కార్యదర్శులు సునీల్‌కుమార్, లక్ష్మణ్, సురేశ్, సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి, అక్టోబర్ 14: దస్నాపూర్ గ్రామంలో కొలువుదీరిన దుర్గామాతను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ దర్శించుకుని పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, అక్టోబర్ 14: పీచర గ్రామంలో ఏర్పాటు చేసి సోయబీన్ కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, తహసీల్దార్ జానకి, నాయకులు ఎర్ర ముత్యం రెడ్డి, అడ్వాల రమేశ్, ఎర్ర శ్రీరాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పని రాజేశ్వర్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

ఖానాపూర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఖానాపూర్/ఖానాపూర్ రూరల్/దస్తురాబాద్/తలమడుగు, అక్టోబర్14 : ఖానాపూర్, దస్తురాబాద్, తలమడుగు మండలాల్లోని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ కూడళ్ల వద్ద ఉంచి సామూహికంగా ఆడిపాడారు. అనంతరం ఆయా గ్రామాల్లో చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

తాంసి, అక్టోబర్ 14 : కప్పర్ల గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు, యువతులు, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి రామాలయ ఆవరణలోకి ఆడి పాడారు. కప్పర్ల గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఊరేగింపుగా వెళ్లి వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

తలమడుగు: బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న మహిళలు

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

నార్నూర్, అక్టోబర్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ కొనియాడారు. సోమవారం నార్నూర్‌లో దళితుల ఆధ్వర్యంలో 68వ దమ్మచక్ర పరివర్తన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంశీల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ భవన్ నుంచి ఆదర్శనగర్ వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, విద్యవేత్త బాలాజీ కాంబ్లే, మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గే రుక్మాబాయి, మీనాబాయి, దేవ్‌రావ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి, అక్టోబర్ 14 : మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నైతం బాలు ఆధ్వర్యంలో సోమవారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా ఆత్రం ధర్ము, మండలాధ్యక్షుడిగా మర్సుకోల నాందేవ్, ఉపాధ్యక్షుడిగా వెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం మధుకర్, కోశాధికారిగా మర్సుకోల హీరామన్, సహాయ కార్యదర్శిగా ధన్వే విజయ్, సలహాదారుడిగా కొడప భీంరావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర, జిల్లా నాయకులు కుడే కైలాస్, ముకాడే విష్ణు, సెడ్మాకి రామారావ్, జైతు, గేడం శ్రీరాం, శంకర్, నందుకుమార్, గోవింద్, నటరాజ్, సంతోష్, ఓమేశ్, వినోద్, హీరాలాల్ పాల్గొన్నారు.

రైతు భరోసా అందని ద్రాక్షేనా..?

నేరడిగొండ, అక్టోబర్ 14 : వానకాలం ముగిసి, యాసంగి ప్రారంభమైన రైతు భరోసా నిధులు అందని ద్రాక్షలాగానే అయిందని రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల రైతులతో కలిసి వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతులు పంట పెట్టుబడికి ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రెండు పంటలకు విడుతల వారీగా రూ.10 వేలు అందించి రైతులను ఆదుకుందన్నారు. ప్రభుత్వం జీవో 567 ప్రకారంగా ప్రతి రైతుకి రేషన్‌కార్డు నిమిత్తం లేకుండానే పంట రుణమాఫీ చేస్తామని చెప్పి, అధికారులతో కొత్త రేషన్ కార్డుల సర్వే చేస్తూ రుణమాఫీ ప్రక్రియను కాలయాపన చేస్తోందని విమర్శించారు. జిల్లాలో 90 వేల మంది రుణాలు తీసుకున్న రైతులుండగా, అందులో 55,961 మందికి మాఫీ అయిందని, మిగతా 34,039 మందికి మాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీతో పాటు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. రైతులు బిక్కు, లింగన్న, జంగు, గోవర్ధన్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

ఎదులాపురం, అక్టోబర్ 14 : తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల15 నుంచి 29వ తేదీ వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సామల ప్రశాంత్ పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ నెల 15వ తేదీన జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమై ఉస్మానియా యూనివర్సిటీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరేందర్, సభ్యులు రామోజీ ఆంజనేయులు, ఎండీ రఫీక్, సూజత్‌అలీ, కిరణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల నిరవధిక బంద్

సారంగాపూర్, అక్టోబర్ 14: మండలంలోని ఏకలవ్య, పద్మావతి డిగ్రీ కళాశాలను సోమవారం నుంచి నిరవధికంగా బంద్ ప్రకటిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్స్ అహ్మద్ పాషా, శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు సంబంధించిన ఆర్‌టీఎఫ్‌ను ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందని, తప్పని పరిస్థితిల్లో టీపీడీఎంఏ (తెలంగాణ ప్రైవేట్ పీజీ, డిగ్రీ కళాశాల అసోసియేషన్) పిలుపు మేరకు నిరవధిక బంద్‌ను ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

ఇందిరమ్మ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ముథోల్, అక్టోబర్ 14 : ముథోల్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఏడుగురు సభ్యులు గల ఇందిరమ్మ కమిటీలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో శివ, ఇద్దరు ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు మహానంద, గడ్డమొల్ల చిన్నక్క, బాబన్న, సాయినాథ్, ఇమ్రాన్ ఖాన్, కన్వీనర్‌గా ప్రసాద్ యాదవ్, సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు రైతులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు పెసా చట్టంకు విరుద్ధం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 14 : గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలు పెసా చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని ఆదివాసీ సేన మండల కన్వీనర్ మెస్రం సుదర్శన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అందుబాటులో ఉన్న సిబ్బందికి ఆదివాసీ సేన ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఇక్కడ ఆదివాసీ సేన కో-కన్వీనర్ కాశీరాం, తదితరులు ఉన్నారు.

ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం

భైంసా, అక్టోబర్ 14 : భైంసాలోని బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో సోమవారం ధమ్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శీలం ప్రభాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఘన వీడ్కోలు

బాసర, అక్టోబర్ 14 : బాసర గోదావరి వద్ద దుర్గమ్మకు భక్తులు ఘన వీడ్కోలు పలికారు. నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమ్మ విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం నిజామాబాద్, భైంసా, ధర్మాబాద్ నుంచి బాసర గోదావరి వద్దకు తీసుకువచ్చారు. అనంతరం గోదావరి వద్ద అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన వీడ్కోలు పలికారు. అమ్మవారిని భక్తి శ్రద్ధలతో గోదారమ్మ ఒడిలోకి చేర్చారు. బ్రిడ్జి వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

అతి ఉత్కృష్ట సేవా పథకాలు..

ఎదులాపురం, అక్టోబర్ 14 : పోలీసు సర్వీస్‌లో 25 సంవత్సరాల పాటు ఎటువంటి రిమార్కులు లేకుండా ఉత్తమంగా విధులు నిర్వర్తించినందుకు రాష్ట్ర ప్రభుత్వం-2024 సంవత్సరానికి గాను అతి ఉత్కృష్ట సేవా పథకాలను ప్రకటించింది. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ ఆదిలాబాద్ ఏఎస్ఐలు జాదవ్ సుభాష్, మహ్మద్ ఖైజర్, కొండూరి రమేశ్, వన్నాల గంగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బీ రవీందర్ రెడ్డి, టీ విజయ్ కుమార్, పుట్టపాక స్వామి, పవార్ ధన్‌లాల్, అబ్దుల్ అలీం, ఎం సత్యనారాయణ, సుదర్శన్ ఉన్నారు.

ఆరుగురికి ఉత్కృష్ట సేవా పథకాలు..

పోలీసు సర్వీసులో 15 సంవత్సరాల పాటు ఉత్తమంగా విధుల నిర్వర్తించిన ఆరుగురు సిబ్బందికి ఉత్కృష్ట సేవా పథకాలను 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వారి వివరాలు కానిస్టేబుల్ అట్టూరి ప్రకాశ్ రెడ్డి, పిప్పరివార్ లక్ష్మణరావ్, ధర్మన భూమన్న, రాథోడ్ రామారావ్, పవార్ శేష్‌రావ్, మేడిపల్లి ముకుంద్ ఉన్నారు.

తంబాకు ప్యాకెట్లు పట్టివేత

ఎదులాపురం, అక్టోబర్ 14: హైమదాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వే పార్సల్‌లో వచ్చిన రూ.7.20 లక్షల విలువ గల నిషేధిత తంబాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన ఆశిష్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నదిలో ఒకరి గల్లంతు

జైనథ్, అక్టోబర్ 14 : మండలంలోని డొల్లారా పెన్‌గంగనదిలో దుర్గాదేవి విగ్రహ నిమజ్జనంలో విషాదం నెలకొంది. సోమవారం విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్‌లోని రణదివేనగర్ కాలనీకి చెందిన గజ్జ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు నదిలో పడి గల్లంతయ్యాడు. గాలింపు చర్యలు చేపట్టారు.

తరోడ తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభం

జైనథ్, అక్టోబర్ 14: తరోడ బ్రిడ్జి పక్కన గల తాత్కాలిక రోడ్డు పనులను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సోమవారం అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈ సుభాష్, పీఎం గౌతం, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన 51 మందికి ఉద్యోగాలు

ఎదులాపురం, అక్టోబర్ 14 : ఆదిలాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీ టీచర్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొంది మొత్తం 51 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని స్టడీ సర్కిల్ డైరెక్టర్ జీ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 34 మంది ఎస్జీటీ టీచర్ ఉద్యోగాలు, 17 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. వీరికి కలెక్టర్ రాజర్షి షా, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు, అధ్యాపక బృందం తరపున అభినందించారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా బండి దత్తాత్రి

ఎదులాపురం, అక్టోబర్ 14 : భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఆదిలాబాద్ పట్టణ మహాసభలు స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. 15 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా బండి దత్తాత్రిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)ను పున : ప్రారంభించాలని, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని, టెక్సటైల్స్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, జిల్లాకు సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేయాలని తీర్మానాలు చేశారు. రానున్న రోజుల్లో తీర్మానాల అమలు కోసం పోరాటం చేస్తామన్నారు .

ఎన్‌పీఆర్డీ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

ఎదులాపురం, అక్టోబర్ 14 : హైదరాబాద్‌లో ఈ నెల 25, 26వ తేదీల్లో జరుగనున్న దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రామీణభివృద్ధి, పంచాయతీ రాజ్, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. సోమవారం సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో ఎన్‌పీఆర్డీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను టీపీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య, దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్‌తో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు.

ఎమ్మార్పీఎస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

ఎదులాపురం, అక్టోబర్ 14 : ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు జాతికి అవమానపర్చినట్లుగా భావిస్తున్నామని మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీన మాలల ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే వెంకట స్వామి మాలల ఐక్యతకు పిలుపునిచ్చారన్నారు. వర్గీకరణ చేసే విషయంలో మా మాలల యొక్క జనాభాను తక్కువ చేసి చూపకుండా ఖచ్చితమైన లెక్కలు తెల్చిన తర్వాత ముందుకెళ్లాలని డిమాండ్ చేశారన్నారు. తాజా జనాభా లెక్కలు 2024ను తెల్చిన తర్వాత వర్గీకరణను న్యాయంగా, శాస్త్రీయ బద్ధంగా చేయాలని , రాజ్యంగబద్ధంగా చేసిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

17న కుమ్రం భీం వర్ధంతి

ఉట్నూర్, అక్టోబర్ 14: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్‌లో, ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకుడు పెందూర్ రాజేశ్వర్, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, పుర్క బాపురావ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో వర్ధంతికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కనక ప్రభాకర్, పెందూర్ లక్ష్మణ్, నాందేవ్, టేకం ధర్ము, రమేశ్, సాయిరాం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నార్నూర్, అక్టోబర్ 14 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘట్‌లో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న కుమ్రం భీం వర్ధంతిని విజయవంతం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దాదిరావ్ పిలుపునిచ్చారు. సోమవారం గాదిగూడ మండలం లోకారి(కే)గ్రామంలోని కుమ్రం భీం చౌరస్తా వద్ద ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో భీం వర్ధంతికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా నాయకులు నటరాజ్, గౌరవాధ్యక్షుడు జ్యోతిరాం, మోతీరాం, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ఖానాపూర్ రూరల్, అక్టోబర్, 14: ఖానాపూర్ మండలం దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో రత్నకర్ రావు హాజరై గ్రామంలో జరిగిన పనుల గురించి, వనమహోత్సవంలో నాటిన మొక్కల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులను అందరికీ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణ వితరణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 14 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారులకు వాహనాలు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు ముద్ర, స్టాండప్ ఇండియా పథకాలలో భాగంగా 12 ఆటోలు, మూడు కార్లు అందజేశారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నర్సింహ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు స్థలం కేటాయించాలి

ముథోల్, అక్టోబర్ 14 : ముథోల్ మార్కెట్ యార్డుకు గోదాం స్థలాన్ని కేటాయించాలని మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీపీ అయేషా అప్రోజ్ ఖాన్‌తో పాటు గ్రామస్తులు తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదాంకు స్థలం లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. స్థలం కేటాయించినచో రైతులకు ఇబ్బందులు తీరుతాయని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ సంఘం అధ్యక్షుడు నారాయణ, క్యాషియర్ సాయినాథ్, శివాజీ, పోతన్న ఉన్నారు.

బాలుడిని చేరదీసిన బాలల పరిరక్షణ సిబ్బంది

బాలుడిని చేరదీసిన బాలల పరిరక్షణ సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 14 : చిన్